క్లుప్తంగా

సిద్దిరాంరెడ్డికి నివాళి



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ రూరల్: మెదక్ డీసీసీబీ డైరెక్టర్ పీఏసీఎస్ చైర్మన్ చిలుముల హన్మంత్‌రెడ్డి తండ్రి మాజీ సీడీసీ చైర్మన్, మాజీ సర్పంచ్ చిలుముల సిద్దిరాంరెడ్డి మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి బుధవారం ర్యాలమడుగు గ్రామానికి చేరుకొని సిద్దిరాంరెడ్డి మృతదేహానికి నివాళ్లు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీ వైస్‌చైర్మన్ లావణ్యారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, నాయకులు అంజాగౌడ్, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం



మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఈఓ

శివ్వంపేట(నర్సాపూర్): విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎంఈఓ బుచ్చనాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉసిరికపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుధాకర్ తల్లి రాంగారి వెంకట్‌లక్ష్మీ జ్ఞాపకార్థం మజ్జిగ కేంద్రం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబురావ్, బీఆర్ఎస్ కేవీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేష్, విద్యా కమిటీ చైర్మన్ కృష్ణ, పీఆర్‌టీయూ జిల్లా నాయకుడు కమ్మరి రవికుమార్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధిలో గుండ్లపల్లి గ్రామానికి చెందిన కానుకంతుల బాలయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల నగదు అందజేశారు.

కొనసాగుతున్న దీక్షలు



దీక్షలు చేస్తున్న అఖిలపక్ష నాయకులు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం రామాయంపేటలో అఖిలపక్షం అధ్వర్యంలో చేపట్టిన దీక్షలు బుధవారంతో 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక డివిజన్ ఏర్పాటు చేసేవరకు దీక్షలు విరమించబోమని అఖిలపక్షం ప్రతినిధులు స్పష్టం చేశారు. దీక్షలకు యువజన సంఘాలు, కుల సంఘాలు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు నాయకులు తెలిపారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



పుస్తకాలను అందజేస్తున్న సభ్యులు

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలు అభినందనీయమని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు లావణ్యామాదవరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోమారం గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం సాధన సంస్థ ఆధ్వర్యంలో సైన్స్ మెటీరియల్, గ్రంథాలయం పుస్తకాలు అందజేశారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి రత్నపూర్ గ్రామంలో ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ కోశాధికారి బండారి గంగాధర్ రూ.5 వేల ఆర్థికసాయాన్ని బుధవారం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు.

నేడు చైర్మన్, ఎమ్మెల్యే పర్యటన

శివ్వంపేట(నర్సాపూర్): మండల పరిధి బిజ్లిపూర్ గ్రామంలో రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు రానున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడ శాఖను అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపార రంగంతో పాటు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు రుణాలను సకాలంలో అందజేయాలని సూచించారు. జిల్లాలో రెండు శాఖలు ప్రారంభించడం హర్షనీయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని బ్యాంకు సిబ్బందికి సూచించారు. అనంతరం బ్యాంక్ ఆఫ్ బరోడ హైదరాబాద్ జోన్ చీఫ్ జనరల్ మేనేజర్ మన్మోహన్‌గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వరంగ బ్యాంకులలో తమ బ్యాంక్ ఆఫ్ బరోడ బ్యాంకు ద్వితీయ స్థానంలో ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తమ బ్యాంకుకు 160శాఖలు, ఏపీలో 240 శాఖల ద్వారా ప్రజలకు సేవలను అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో బ్యాంకు డీజీఎం గోవింద్‌ప్రసాద్‌వర్మ, రీజనల్ మేనేజర్ చంద్రశేఖర్, స్థానిక వ్యాపారి రాఘవేందర్‌రావు, తెలంగాణ పీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్, స్థానిక శాఖ మేనేజర్ వెంకటేశం, ఫీల్డ్‌ఆఫీసర్ జితేందర్, క్యాషియర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అదే విధంగా రోడ్డు వెడల్పులో భాగంగా ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు కేటాయించిన డబుల్ బెడ్ రూంలకు సంబంధించి సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డలకు వారి పెళ్లి బాధ్యత భారం కాకూడదని ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, తూప్రాన్ ఆర్డీఓ శ్యాంప్రకాశ్, తహసీల్దార్ నాగవర్ధన్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

భూములను కాపాడాలని వినతి



డీఏఓకు వినతిపత్రం అందజేస్తున్న నత్నాయిపల్లి రైతులు

నర్సాపూర్: కోర్టు కేసు పరిధిలో ఉన్న భూములను కాపాడాలని నత్నాయిపల్లి గ్రామస్తులు ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నత్నాయిపల్లి గ్రామానికి చెందిన రైతులు పోచన్న, వసంత, రవి మాట్లాడుతూ తమ గ్రామ పరిధిలో ధర్మారం గ్రామానికి చెందిన 1నుంచి 31వరకు సర్వే నంబర్లలో 656 ఎకరాల భూములు ఉన్నాయని, ఆయా భూముల్లో 40 ఏళ్లుగా కాస్తులో ఉంటూ సాగు చేసుకుంటున్నామని వివరించారు. ఇట్టి భూములకు సంబంధించి కోర్టులో కేసు కొనసాగిందని, కోర్టులో తమ గ్రామానికి చెందిన వ్యక్తులకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. అయినప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. మండల రెవెన్యూ కార్యాలయంలోని పలువురు ఉద్యోగులు తమ గ్రామానికి సంబంధం లేని వ్యక్తులతో కుమ్ముక్కయి రెవెన్యూ రికార్డులలో తప్పుడు పేర్లు నమోదు చేశారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ధర్మారం భూములను ఇతర గ్రామాల వారికి అప్పగిస్తే సహించేదిలేదని నత్నాయిపల్లి గ్రామానికి చెందిన రైతులు హెచ్చరించారు.

పేదలకు వరం.. 'కంటి వెలుగు'



కొడిపల్లి: కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రాజునాయక్



నర్సాపూర్: కంటి పరీక్షల కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ వినోదరెడ్డి

కొడిపల్లి(నర్సాపూర్): పేదలకు వరం.. కంటి వెలుగు కార్యక్రమమని ఎంపీపీ రాజునాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లిలో కంటివెలుగు వైద్యశిబిరాన్ని ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవితఅమర్‌సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాలు, తండాల ప్రజలు కంటివెలుగు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లం, నాయకులు కిషోర్‌గౌడ్, డాక్టర్ సృజన, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వినోదరెడ్డి, సర్పంచ్ బిక్షపతి అన్నారు. బుధవారం మండల పరిధిలోని సామ్లా తండాలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యల పరిష్కారానికి నిపుణులైన వైద్యులతో ఉచితంగా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి మనోచారి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పర్వతాపూర్‌లో

రామాయంపేట(మెదక్): మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో బుధవారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ బోయిన దయాలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రావణి బీఆర్ఎస్ నాయకులు స్వామి, ఏఎన్ఎంలు లక్ష్మి, బాలమణి, అనిత, క్యాంపు సూపర్‌వైజర్ సునంద, పాల్గొన్నారు.

తూప్రాన్: అంధత్వ నివారణ కోసమే సీఎం కేసీఆర్ కంటివెలుగు శిబిరాలకు శ్రీకారం చుట్టారని మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో కంటివెలుగు ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీశైలంగౌడ్, నాయకులు సత్తార్, సత్యలింగం, వైద్యులు పాల్గొన్నారు.

పుస్తెమట్టెలు అందజేత

చిన్నశంకరంపేట(మెదక్): మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా మండల పరిధిలోని మడూర్ గ్రామానికి చెందిన సందిగల్ల లక్ష్మి-రాములు కూతురు భార్గవి వివాహానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా బుధవారం పుస్తెమట్టెలను అందజేశారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట, మడూర్ గ్రామాల సర్పంచ్‌లు రాజిరెడ్డి, నర్సమ్మ, నాయకులు రమేష్‌గౌడ్, రమేష్, వీణగౌడ్ పాల్గొన్నారు

స్వశక్తికరణ్ అభియాన్ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

నర్సాపూర్ రూరల్: మండల పరిధిలోని రుస్తుంపేట్ గ్రామంలో బుధవారం 272 భూత్ స్వశక్తికరణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ వాల్దస్ మల్లేష్‌గౌడ్, నర్సాపూర్ మండల ప్రధాన కార్యదర్శి నగేష్‌గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జిగా శ్రీకాంత్‌చారి, బూత్ అధ్యక్షులుగా వెంకటేష్, కార్యదర్శిగా శ్రీకాంత్, సభ్యులుగా మురళి, వినోద్, విష్ణు తదితరులను ఎన్నుకున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ధరిపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు ఇందిరా బుధవారం హఠన్మరణం చెందింది. విషయం తెలుసుకున్న మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ పంపించిన రూ.10వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ సభ్యుడు మేడి గణేష్, ధరిపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి

రామాయంపేట(మెదక్): పట్టణంలో బుధవారం రాత్రి కాంగ్రెస్ ఆధ్వర్యంలో మజీద్‌లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ముస్లిం, మైనార్టీలకు కాంగ్రెస్ ఎంతో చేసిందన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామచందర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు శ్యాంరెడ్డి, పట్టణాధ్యక్షుడు చింతల యాదగిరి, కౌన్సిలర్ అనిల్, ఎంపీటీసీ నాగులు, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి విప్లవ్‌కుమార్, నాయకులు మోహన్‌రెడ్డి, మధుగౌడ్, జిల్లా కార్యదర్శి బైరం కుమార్, పట్టణ కార్యదర్శి వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో ఇరువర్గాల వాగ్వాదం

నిజాంపేట(మెదక్): ఏళ్లతరబడి పెండింగ్‌లో ఉన్న నిజాంపేట మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం పనులు ఆఘమేఘాల మీద బుధవారం ప్రారంభించారు. రెండు రోజుల క్రితం మల్కాజిగిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కుమారుడు మైనంపల్లి రోహిత్ మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్‌విందు కార్యక్రమంలో పాల్గొని బస్టాండు నిర్మాణంపట్ల హామీనిచ్చారు. తన సొంత ఖర్చులతో అధునాతన రీతిలో ఏసీ బస్టాండు నిర్మిస్తామని ఆయన సమావేశంలో చెప్పగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి వర్గంవారు మరుసటి రోజు అదే స్థలంలో బస్టాండు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ మేరకు బీఆర్ఎస్‌లోని రెండువర్గాల వారు అక్కడికి చేరుకోగా వారిమధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇన్నాళ్లు ఎవరూ బస్టాండు నిర్మాణం గురించి పట్టించుకోకుండా ఇపుడు ఆఘమేఘాల మీద పనులు ప్రారంభించడంతో ఈ విషయం చర్చనీయాంశమైంది.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి, వేంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్త సురేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఆలయ పూజారి వాసుదేవచారి, చిన్నజియర్ స్వామి శిష్యబృందం, భక్తులు పాల్గొన్నారు.

16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

అల్లాదుర్గం(మెదక్): ఈ నెల 16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు అల్లాదుర్గం ఉమ్మడి మండలం వట్‌పల్లి మండల పరిధిలోని పోతులబోగుడ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మల్లిక బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6 తరగతి ప్రవేశానికి ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 7 నుంచి 10 తరగతి ప్రవేశానికి 2 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్ డైన్‌లోడ్ చేసుకుని పోతులబోగుడ పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

మల్కాపూర్‌లో చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్ఐ సురేష్ కుమార్

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ సురేష్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బాటసారులు, గ్రామస్తుల దాహార్తిని తీరుస్తున్న పంచాయతీ పాలకవర్గాన్ని ఎస్ఐ అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నేమహాదేవి నవీన్, ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్, పంచాయతీ కార్యదర్శి మహేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మేకిన్ యువత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న నాయకులు

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లి గ్రామంలో బుధవారం ఆత్మగౌరవ యాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లం, శ్రీనివాస్, ఆగం, వడ్ల నవీన్, స్టాలిన్‌నర్సింలు, ఆంజనేయులు, రాజ్‌కుమార్, రవి, ఖాలీం, రాకేశ్ పాల్గొన్నారు.

ఇసుక తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు



ఇసుక టిప్పర్లను అడ్డుకుంటున్న గ్రామస్తులు

మెదక్ రూరల్: ఇసుక తవ్వకాలను గ్రామస్తులు అడ్డుకున్న సంఘటన మెదక్ మండలంలోని బొల్లారంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. అభివృద్ధి పేరిట హల్దీవాగు, సంగాయిగూడ శివారు వాగు నుంచి బొల్లారం శివారులోకి ప్రవేశించి టిప్పర్లతో ఇసుక తవ్వకాలను చేపడుతున్నారు. ఇసుక తరలింపుతో సమీప వ్యవసాయ పొలాలకు నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు వాపోతున్నారు.

కార్యకర్తలను తొలగించడం సరికాదు

శివ్వంపేట(నర్సాపూర్): బీఆర్ఎస్ కార్యకర్తలను తొలగించే అధికారం బీఆర్ఎస్ మండల కమిటీకి లేదని రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపిస్తూ తొలగించినట్లు మండలశాఖ నిర్ణయం తీసుకోవడం తప్పన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే క్రమశిక్షణ కమిటీ దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. అంతేకాని సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు.

అధిష్టానం ఆదేశాల మేరకు చర్యలు..

బీఆర్ఎస్ పెద్దలపై ఆంజనేయులుగౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను జిల్లా అధిష్టానం ఆదేశాల మేరకు అతన్ని బీఆర్ఎస్ నుంచి తొలగించినట్లు మండల అధ్యక్షుడు రమణగౌడ్ అన్నారు.

జీపీఎస్‌ల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎంపీపీ రాజునాయక్
- పంచాయతీ కార్యదర్శుల సంబరాలు



నర్సాపూర్: కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్



చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో..



కొడిపల్లిలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు, పంచాయతీ కార్యదర్శులు



పెద్దశంకరంపేటలో కేక్ కట్ చేస్తున్న కార్యదర్శులు

కొడిపల్లి(నర్సాపూర్): గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీపీ రాజునాయక్ తెలిపారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో జీపీఎస్‌లు విధుల్లోకి చేరి నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాలుగేండ్లుగా కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. అనంతరం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెప్రగతి, హరితహారం తదితర పనులను కార్యదర్శులు విజయవంతంగా చేపడుతున్నారని తెలిపారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సార రామాగౌడ్, సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు అమర్‌సింగ్, కాంతారావు, సుధాకర్, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఇత్యనాయక్, మండల అధ్యక్షుడు గోల్యనాయక్, ప్రవీణ్‌రెడ్డి, బషీర్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సంబరాలు...

అల్లాదుర్గం(మెదక్): ఉద్యోగంలో చేరి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు బుధవారం అల్లాదుర్గం ఎంపీపీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు.ఉద్యోగంలో నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఎంపీడీఓ శంకర్ చేతుల మీదుగా కెక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.విధి నిర్వహణలో క్రమ శిక్షణతో పని చేస్తే ఏలాంటి ఇబ్బందులు ఉండవని ఎంపీడీఓ శంకర్ చెప్పారు.ప్రభుత్వం అప్పగించిన పనిని భాద్యతతో నిర్వహిస్తే ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు లింగప్ప, రాములు, వీరబాబూ, రేణుకా తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగంలో చేరి నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం వద్ద సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు ఎల్లం జెడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, ఎంపీడీఓ ఆనందమేరీ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నియామకమై నాలుగేండ్లు పూర్తయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జేపీఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రమేష్, సీనియర్ కార్యదర్శులు, పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగంలో చేరి నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం టేక్మాల్‌లో ఎంపీపీ స్వప్నరవితో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత స్వప్నరవి, సూపరింటిండెంట్ విష్ణువర్ధన్, పంచాయతీ మండల కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలో జూనియర్ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారు తమ ప్రొహిబిషనరీ కాలం నాలుగేళ్లు పూర్తవడంతో బుధవారం ఎంపీడీఓ కార్యాయలంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీపీ వినోదరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి కేక్ కట్ చేసి సంబరాలలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ కార్యదర్శులు మాట్లాడుతూ తమ ప్రొహిబిషనరీ కాలం నాలుగేళ్లు పూర్తి చేసుకున్నామని, సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చేసిన ప్రకటన మేరకు తమల్ని రెగ్యులర్ చేసేవిధంగా జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్, ఈసీ భగవంత్‌రెడ్డి, కార్యదర్శులు తిరుపతి, రవిశంకర్, నాగరాజు, జితేందర్,నాగరాజు, ఆనంద్, ప్రశాంతి, నిర్మల, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగంలో చేరి నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.